The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSDAY 7-12-33

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ మార్గశిర బ॥౫ గురువారము ౭-౩-౧౩౪౩ ఫ { సంచిక ౯౮

రాజప్రతినిధి దంపతులరాక

నగరములో మూడురోజులు గొప్పఉత్సవము

నవంబరు ౨౮ వ తేది మొదలుకొని డిసెంబరు ౧ వ తేది ఆఖరువరకు హైదరాబాదు నగరములో ఎటుజూచినను ముఖ్యములైన రాజవీధులన్నియు ఉత్సవశోభతో కళకళలాడుచుండెను. ఈ మూడురోజులును భారతదేశమునకు రాజప్రతినిధియగు లార్డు విలింగ్డనుగారును వారి సతీతిలకమును నగరమందు వివిధప్రభుత్వోద్యోగులను ప్రజాసంస్థలను దర్శించుచు నగరమందలి గొప్పవంశము వారివలన విందులను, సత్కారములను అనుభవించుచుండిరి. ఆమూడురోజులును ఏనోటను మూడులకును రాజప్రతినిధి దంపతుల దర్శనముచేయుటకును నగరభాగములనుండియేగాక జిల్లాగ్రామములనుండి యువజనము హైదరాబాదు నగరమందలి రాజవీధులలో సందడిగానుండెను. తెల్లవారుజామునుండియే మూటలను పెట్టుకొని అనేకులు గ్రామజనులు నిలుచుచుండిరి. కొందరు రాత్రి పదిగంటలప్పుడు కూడ కోఠీప్రక్కల నగరవాసుల యిండ్ల గోడల వారగాని హేమంతపు చలిబాధనుకూడ ఓర్చుకొని రాజప్రతినిధి దంపతుల దర్శనముకై ఆత్రముతో కనిపెట్టుకొనుచుండిరి. వీరుల సౌకర్యమునకై ప్రక్కల కావలియున్న పోలీసుభటులు విజిలు శబ్దములను వినినప్పుడెల్ల ఈ కూర్చున్నవారేగాక త్రోవన పోవువారును వైస్రాయిగారు వచ్చుచున్నారను సంతోషముతో పరిశుభ్రముగ నిలుచుచు ప్రారంభమునుతో ఆతురుకేసి నిలువబడి చూచుచుండెడివారు. ఇదివరకు ఈ పత్రికాముఖమున వర్ణింపబడిన అలంకారములకు తోడుగా వైస్రాయిగారు జనుల అతిశ్రేయమున కుమారాల మునుముందు అపరిమితానందభరితులై యుండవలెనని చేయబడెను.

మొదటిరోజు అనగా నవంబరు ౨౮ వ తేది నాడు వైస్రాయిగారు నగరమునకు వచ్చిన రోజున, వారు రైలుస్టేషనునుండివిడిది అగు కూటీము [illegible] సంస్థానాధికారులందరివలన స్వాగతమునకు [illegible] కత్యాసనములనంది మోటరుకారులో ఊరేగుచు రాచనగరును పోవుచుండిరి. ఆ [illegible] రాజవీధులలో [illegible] ఇరుప్రక్కల నిల్చియుండిన జనసమూహములకు వైస్రాయిగారు మందహాసముతో [illegible] తమ సంతోషమును తెల్పుచుండుట [illegible] జనసమూహము [illegible] అత్యుత్సాహముగానుండెను.

మూడురోజుల విశేషములు

[illegible]

[illegible]

గారు ఇండియాకును [illegible] కలిసి [illegible]

[illegible]

విందువినోదగోష్ఠులు

[illegible]

[illegible]

మూడవరోజు [illegible]

[illegible]

[illegible]

[illegible]

జాబులు

కొత్తకొండ దేవాలయము
హిందూనాయకుల కొకమనవి

మహా రా॥ రా॥ శ్రీ గోలకొండ పత్రికాధిపతి గారికి,

అయ్యా!

శ్రీముఖనామ సం॥ కార్తిక బ॥ ౧౧ సోమవారము తేదిన వెలువడిన దినపత్రిక (౫౪) వ సంచికలో "యాదగిరికి తోడు శ్రీ వీరభద్రస్వామి దేవాలయము" అను శీర్షికక్రింద ప్రచురించిన కొత్తకొండలోని శ్రీస్వామివారి దేవాలయమునకు సంబంధించిన విషయములేఖకను చాల గలవు విస్తృతాంశముల అధికారులు లెవరైనను విచారించిన తప్పక బయటపడగలవు పూజారీల ప్రవర్తనము ఎంతమాత్రము సరియైనదిగాలేదు చెప్పుటకుకూడ చాల అసహ్యముగా నుండును. ఇక వీరయొక్క ముఖ్త్యార్ దేవల్ పటువారి బొప్పరాజా వేంకటరామరావుగారి సంబంధము ఈదేవాలయమున నుండునంతవరకు ఎన్నటికిని దమ్మిడిద్రవ్యము లెక్కకు రాకపోగ, దేవాలయపరిస్థితులు బాగుపడవని నిక్కచ్చిగా చెప్పవచ్చును శ్రీస్వామివారి ఉత్సవము రాబోవు ఈపుష్య బ॥ ౧౩ లకు సరియైన ఫ ౧౭ ఇవ్వంబాదు స్న ౧౯౩౩ ఫ తేదినుండి జరుగగలదు? దేవాలయమువేల రాబడిని పూజారీలును వారి ముఖ్త్యార్ రావుగారును మర్యయము చేయకుండ నాపివేయించుటకై తగుప్రయత్నములో కొందరు మతాభిమానులు పూనుకొనినటుల తెలియుచున్నది ప్రతిసంవత్సరము ఒక ఉత్సవములోనే సుమారు ఆరువేల రూపాయల రాబడి మామూలుగవచ్చుచుండును ఇంతగొప్ప మొత్తమును పూజారీలు రావుగారు కలసి స్వార్జితముగా భోగించి ఇష్టపూర్వకముగా కొట్టివేయుచుందురు. భక్తులకు ప్రజలవలన వచ్చురాబడిని అన్యాయముగా మాయముచేయకుండ వారికివేయించుబాధ్యత మతాభిమానులకు మహాశయులపైనను ప్రభుత్వమువారిపైనను గలదు సుప్రసిద్ధ హిందూనాయకులగు మ॥ శ్రీ వామన్ నాయకు గారును మ॥ శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారును మ॥ శ్రీ మాడపాటి హనుమంతరావుగారును, మొదలగువారు ఇట్టి విషయమునకు శ్రద్ధ తీసుకొనగలరని ఆశించుచున్నారము. ఉత్సవము సమీపించుటచే బాధ్యతగల ప్రభుత్వాధికారుల దృష్టికీవిషయము ఎంతత్వరలో వచ్చిన అంతమేలు కలుగును. కావున నేటినుండి మతాభిమానులగుటచే తమ పత్రికా మూలమున తగు సహాయమును చేయగలరని ప్రార్థించుచున్నారము

ది ౧౫-౧-౧౯౩౩ } [ఒకవిశేఖరి]

శ్రీ కన్యకాపరమేశ్వరీ సంఘమువారి
వార్షిక నివేదిక (అంగీరస సం॥)

ఈ సంఘమువారు ప్రకటించిన నివేదిక చూడనైనది. శ్రీముఖ సం॥ చైత్ర శు॥ ౧ వరకు ఆదాయము రూ ౨౩, ౭౦౫—౧౫—౯, ఖర్చులు ప్రతి సంవత్సరము రూ ౧౨౦౯-౦-౦ మిగత సొమ్ము ఇంపీరియలు వడ్డీగా వర్తకులవద్ద నిలిచియున్నది. శాశ్వత చందాలిచ్చునియ్యబోయి బకాయిలు ఉంచిన వారి బకాయి ౭౩౩-౮-౦. ఇది మంచిపద్ధతికాదు. వైశ్యులలో అన్నప్రకారము సరిగా వేళకు చెల్లించుట ఆచారము. కనుక బాకీయున్న మహాశయులు సొమ్ము వెంటనే చెల్లించవలయును. అప్పుడువారి వస్తువాహనములు వగైరాల విలువ రూ. ౨౨౫౯౦-౧-౦ శ్రీ కన్యకాపరమేశ్వరీ సంఘమువారు చేయుచున్న ముఖ్యకార్యము యాదాత్మ్య దేవాలయ నిర్వాహణము అని తోచుచున్నది. కార్యదర్శులగు రుద్రంగి నరసింహులు గారిని, సహకార్యదర్శులును మా మిత్రులునగు మిర్యాల రామలింగయ్యగారిని లెక్కలను సక్రమముగా ప్రకటించుచున్నందులకు అభినందించుచున్నాము. శ్రీకన్యకాపరమేశ్వరి పవిత్రనామమునవచ్చు ద్రవ్యములో కొంతభాగమును నగరములోని "కన్యకా పాఠశాలయను" బాలికల ఉన్నత పాఠశాలకు అన్నగ్రహించుట ఉచితము. (స్త్రీ విద్యాభిమాని)

ఢిల్లీచర్చికి నిజాంగారు వేయిపౌనులు విరాళమిచ్చుట

మైసూరు కంట్రాక్టరు బొంబాయి ధర్మసంస్థలకు రూ ౩లక్షలనిచ్చుట

మైసూరులో అబ్కారి కంట్రాక్టరగు ఆర్. యస్. బాయస్ గారు మైసూరునందు వికలాంగుల [చెవిటి, గ్రుడ్డివారల] కొరకై స్థాపింపబడిన కేంద్రసంస్థకు రూ ౨౫౦౦౦ లను బెంగుళూరు ప్రసవవైద్యశాలకు రూ ౧౫౦౦౦ లను బొంబాయి రాజధానిలోని ఆస్పత్రులకును ధర్మశాలలకును రూ ౩ లక్షలను విరాళముగా నిచ్చిరట. ఆసంగతి మైసూరుకు వైస్రాయిగారు వచ్చిన సందర్భమున బైటపడినది.

క్రొత్త ఢిల్లీలో క్రొత్తగా కట్టబడుచుండు రిడంప్షన్ చర్చి పూర్తియగుటకు ౧ లక్ష పౌనులు యింకను కావలసియున్నవి. అందుకుగాను మ. ఘ. వ. నిజాంప్రభువుగారు ౧౦౦౦ పౌనులు విరాళమొసగిరని మైసూరులో లేడీ విలింగ్డను ప్రకటించెను.

రఘునాథ్ మల్ బ్యాంకు

హాలీ కల్దారు మారకం తే ౫-౧-౧౯౩౩

	రూ. అ పై
కల్దారు కొనుగోలు ధర (౧౦౦కి) హాలీ	౧౧౫-౦-౦
కల్దారు అమ్మకము ధర (౧౦౦కి)	౧౧౫-౩-౦

బొంబాయి బజారు ధరలు

౫-౧-౧౯౩౩

వెండి

ఇండియాటంకసాలవెండి(తయారు)తు౧౦౦కిరూ.	౫౬-౭-౦
మొదటి వాయిదా	రూ. ౫౬-౭-౦
రెండవ వాయిదా	రూ. ౫౬-౧౦-౦

బంగారు

ఇండియాటంకసాలబంగారు(తయారు)తు౧కిరూ.	౩౧-౧-౯
మొదటివాయిదా	రూ. ౩౧-౧-౯
రెండవవాయిదా	రూ. ౩౧-౩-౦

—బులెటిన్

మా చందాదారులకు విజ్ఞప్తి

ఈ క్రింది నెంబర్లుగల చందాదారుల చందాధనము బహిమన్ ౧౩౪౩ ఫ తో పూర్తియగుచున్నందున వరుసగా వి. పీ లను పంపుచున్నాము. వి. పీ.లను తీసుకొని పత్రికకు ప్రోత్సాహమొసగ గలరని ప్రార్థన—

587, 614, 415, 416, 585, 708, 550, 509, 697, 278, 704, 165, 536, 537, 81, 220, 700, 521, 698. 699,

నోటు:—ఏదేని కారణముచే పత్రిక వి. పీ చేయవలదని కోరువారు వెంటనే చందా నెంబరు తమకుపంపు పత్రికపైన అడ్రసు నుండును.

మేనేజరు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం౹౹ మార్గశిర బ౹౹ ౫
గు రు వా ర ము

బరారు సమస్యా పరిష్కారము

ఏవిషయమున మ. మ. వ. నిజాంగారి ప్రభుత్వమును హిజ్ మెజిస్టీ సార్వభౌమ చక్రవర్తిగారి ప్రభుత్వమున్న నెలలకొలది శ్రమతో రాయబారముల ను జరిపియుండెనో, ఏవిషయమున మన నిజాంరాష్ట్రీయులగు ప్రజలేగాక బ్రిటిషిండియా ప్రజలును—కొంతవరకు బ్రిటిషుప్రజలుకూడ అని మా అభిప్రాయము—అడుగడుగునకు అదియేమాయెనోఅని కుతూహలముతో నుండిరో— ఆబరారుసమస్య ఉభయప్రభుత్వములకును సమ్మతముగ పరిష్కారము నొందినట్లు ఉభయప్రభుత్వములును తృప్తి పొందగల్గిరని వినుటకు మాకు సంతోషమైనది. ప్రభువుగారికి సంతోషముగ నుండినసేకదా ప్రజలకును సంతోషము. ఈ బరారుసమస్య పరిష్కారమైన విషయమున మ. ఘ. వ. నిజాంప్రభువ శ్రేణ్యులు తమ సంతోషమును డిశంబరు ౧ వ తేదినాటి ఫర్మానుద్వారా తెలిపియున్నారు. ఈ ఫర్మానువల్లను మన సంస్థానము నవంబరు ౨౯ వ తేదిరాత్రి ఒసగిన విందులో వైస్రాయిగారు బరారువిషయమున గావించిన ప్రకటనవల్లను తెలియు అంశములేవి?

౧౯౦౨ వ సంవత్సరపు ఒడంబడికప్రకారము బరారు రాష్ట్రము మధ్యరాష్ట్రముతో కూడ చేర్చి పాలింపబడుచున్నది. ఇకమీదటకూడ నట్లే పాలింపబడును. ఇండియా కంతటికిని ఫెడరల్ రాజ్యాంగము సిద్ధమై బ్రిటిషిండియా యందలి రాష్ట్రములన్నియు అందులో చేరవలసియున్నపుడు మధ్యరాష్ట్రముతోకూడ చేర్చబడి బరారున్న ఫెడరేషనులో చేరును. మధ్యరాష్ట్రమున్న బరారురాష్ట్రమున్న కలిసి ఒకటే వృథగ్వ్యక్తిత్వము (Individuality) గల రాష్ట్రముగా పరిగణింపబడును. బరారునందలి పరిపాలనతీరు ఇప్పుడు మధ్యరాష్ట్రమందు ఎట్లు జరుగుచున్నదో అట్లే (బహుశా క్రొత్తగాచేయబడనున్న ఫెడరల్ రాజ్యాంగశాసనమువలన అవసరమగు మార్పులు చేయబడవచ్చును) యుండగలదని ఊహింపవలసి యున్నది. అనగా బరారు రాష్ట్రములో తక్కిన నిజాంరాష్ట్రములోవలె ఖాస్గీపారశాలల సంబంధమగు ఖానూను, గస్తీనిషాన్ ౫౩ ఇటువంటి విశేషములు లేకపోవచ్చును. ప్రజ ప్రతినిధులతో గూడిన శాసనసభలకు అధమపక్షము విద్య, నీటిసౌకర్యములు మొదలైన పబ్లిక్ వర్కులు, మునిసిపాలిటీలు జిల్లా బోర్డులు మొదలైన సంస్థలు—ఇట్టికొన్ని పరిపాలనా విషయములలో నైనను మంత్రులు బాధ్యత వహింపవలసి యుండవచ్చును. ఇన్ని మాటలేల? ప్రజలు అనుభవించు స్వాతంత్ర్యము విషయమున బరారు మొత్తముపై యిప్పటి బ్రిటిషుయిండియా వలె నుండవచ్చును. ఇది బ్రిటిషుప్రభుత్వమువారు కోరినది సాధించినదియయియుండునని మాయూహ.

మరి నిజాంప్రభుత్వమువారు సాధించిన దేమి? బరారు రాష్ట్రమునకు మ. ఘ. వ. నిజాంగారే ప్రభువని యిదివరకే అంగీకరింపబడియుండెను. ఆవిషయము మరియొకసారి ఎటువంటి సందేహము లేకుండునట్లు బ్రిటిషు ప్రభుత్వమువారిచే నొక్కి చెప్పబడినది. అనగా మ. ఘ. వ. నిజాంగారే బరారుప్రభువని స్థిరపరుపబడినది. ఈమాత్రములోనే విశేషమేమియని కొందరడుగవచ్చును. అంతేకాదు. బరారురాష్ట్రమునకు ప్రభువు మ. ఘ. వ. నిజాంగారు కాదేమోయని అనుమానము కలుగకుండుటకుగాను కొన్ని చిహ్నములు లేక యేర్పాట్లు ఆచరణయందుంచబడునట. ఆయేర్పాట్లు ఏవో వివరములను తెలిసికొనుటకై రాష్ట్రీయప్రజలుత్తొందరపడుచుండవచ్చును. కాని వాటిని వైస్రాయిగారి ప్రకటనగాని ఫర్మానుగాని పేర్కొనలేదు.

ప్రస్తుతమునకు రాష్ట్రీయులు ప్రభువుగారికి తృప్తిగల్గినందుకు సంతసింపవచ్చును. మొత్తముమీద "ఒకవంక బరారురాష్ట్రమును మధ్యరాష్ట్ర ప్రభుత్వముయొక్క పరిపాలనలో నుంచి మరియొకవంక ఇక చేయబడనున్న ఏర్పాటులు బరారుకు బ్రిటిషు ప్రభుత్వముయొక్క విశ్వాసపాత్రుడగు మిత్రుడు ప్రభువను విషయమును నిస్సందేహముచేయునని మ. ఘ. వ. వారిని తృప్తిపొందింప" గలునట్టి విచిత్రమైన పరిష్కారము లార్డు విలింగ్డనుగారు వైస్రాయిగాను ప్రస్తుతపు నిజాంగారు హైదరాబాదు రాష్ట్ర ప్రభువుగాను ఉన్నకాలములో కుదిరినందున—ఈకాలము నిజాం రాష్ట్రచరిత్రలోను ఇండియాచరిత్రలోను ఎప్పటికిని స్మరింపబడుచుండునొక ఘట్టముగా నుండగలదు.

ఎచ్. సి. యస్. పోటీపరీక్షకు అర్హులు

ప్రభుత్వవార్తాలయము వారిట్లు తెల్పుచున్నారు —

౧౩౪౩ ఫ. ౖ౨ ౧౬ నాడు మెడికలు బోర్డువారు చేసిన వైద్యపరీక్షయందు ఈక్రింది ౧౯ మందియు పదవ బోర్డు హైదరాబాదు సివిల్ సర్విసు పోటీపరీక్షకు పోదగినవారని ప్రకటింపబడినది పరీక్షలు ౧౩౪౩ ఫ బహిమన్ ౨౩, ౨౪ మరియు ౨౫ తేదులలో జరుగును —

౧. యం. హనుమన్తరావు
౨ సయ్యదలీ
౩ అహమద్ అబ్దుల్ హఫీజ్ ఖాన్ ఆరజా
౪ సి శేషగిరిరావు
౫. మహమద్ యూహ్యాసిద్దికీ
౬. మహమద్ ఫజ్లుల్లాసిద్దికీ
౭ అస్గర్ హసేన్
౮. మహమద్ ముస్లిహుద్దీన్ అబ్బాసీ
౯ అహమద్ ఖాన్
౧౦ పండిత్ రావు మలకర్ణి
౧౧ సయ్యద్ హసేన్ అలీరజ్వీ
౧౨ మహమద్ అబ్దుల్ హై
౧౩ ఆర్. హరిప్రసాద్
౧౪ గులాం అహమద్ ఖాన్
౧౫ షాహిబుద్దీన్ అహమద్
౧౬ ధన్ మోహన్ లాల్
౧౭ సయ్యద్ సిద్దీక్ అలి అజానీ
౧౮. మహబూబ్ ఖాన్
౧౯. శివ నారాయణ్ లాల్ అష్టన.

పరీక్షకు అర్హులుగా ఏర్పరుపబడినవారు ౧౩౪౩ ఫ బహిమన్ ౧౦ వ తారీఖులోగా హైదరాబాదు సివిలుసర్వీసు బోర్డుకు ఫీజు రూ ౫౦ లను చెల్లించి రసీదును పోటీ టిక్కెటును పొందవలెను

అభ్యర్థులు వైద్య పరీక్షయొక్క ఫలితము యొక్క తీర్మానము కాలేదు

రోగములకు కుదుర్చు స్వామి

సికింద్రాబాదు ౨ ౪ యం అస్పత్రి సమీపమున ఆంజనేయస్వామిగుడి ఒకరు మంత్రములచే రోగములను ప్రతిఫలముగాని లేకయు కుదుర్చుచున్నారట చాలా మంది స్త్రీపురుషులు వారికడ్డు గుంపులుగా పోవుచున్నారట

స్థానిక వార్తలు

స్థానికోద్యోగులకు

వైస్రాయిగారి బహుమతులు

(ఒక విలేఖరి)

వైస్రాయిగారి క్రిందివిధముగ స్థానికాధికారులను బహుమానించిరి —

వైద్యశాఖ —

[౧] సర్దారుబహదురు మేజరుజనరలు మిర్జాఖాదరుబేగు వైద్యాధిపతిగారికి ఒక సిగరెటు డబ్బీ

[౨] లెఫ్టినెంటుకర్నలు మొహియొద్దీను అలీఖానుగారికి ఒక సిగరెటుడబ్బీ

పోలీసుశాఖ —

[౩] అద్బుత్రావుసింగుగారు, పోలీసువాజము ఒకసిగరెటుడబ్బీ

[౪] వెంకటసుగారు, దక్షిణపరిశోధకశాఖ—ఒక సిగరెటుడబ్బీ

[౫] మహమ్మదు ఇస్మాయిలుగారు, పోలీసు సహాయాధ్యక్షుడు—ఒకసిగరెటుడబ్బీ

[౬] అయ్యంగారు, పోలీసుమదద్గారు మొహతేమీమ్ ఒకసిగరెటుడబ్బీ

[౭] రాజాబహద్దరు కొత్వాలు వెంకటరామారెడ్డిగారు ఒక వెండి కేశవరదకెసు

[౮] కిర్నలు అమీరుఖుల్లాసుగారు—ఒంగారపు పాత్రగతపత్రము

రాజకీయశాఖ —

[౧౦] నవాబు జంగు బహద్దరు, రాజకీయశాఖ కార్యదర్శి—ఒక వెండి కడియారము

[౧౧] ప్రభుత్వమువారితోటపు మొహతెమీమ్ అగు జనాబ్ లాడ్డీనుగారికి—ఒక వెండి పెన్సిలు

పి డబ్ల్యు డి శాఖ —

[౧౨] నవాబు క్రమ యూసుఫ్ జంగు బహద్దరు—ఒక సిగరెటుడబ్బీ

[౧౩] మహమ్మదు రహిముల్లా సా॥ ఒక పత్రము

[౧౪] సామయ్యగారు—ఒక సిగరెటుడబ్బీ

[౧౫] మిస్టరు పామర్గారు—

[౧౬] మిస్ పామర్గారు—

ముద్రాశాఖ —

[౧౭] వేణుగోపాలపిళ్లేగారు—ఒక వెండిపెన్సిలు

టెలిఫోను శాఖ —

[౧౮] బాలప్రసాదుగారు—ఒకసిగరెటుకేసు

ఆంగ్లోద్యోగులు

[౧౯] మేజరు సీ ఎన్ సి—ఒకసిగరెటుకేసు

[౨౦] కెప్టను థామసు— ,,

[౨౧] అబ్బాయనుగారు— ,,

ఈపైన వివరింపబడిన యధికారులందరును శుక్రవారము ఉదయము గారిగారెవినిగిరి సహాజరుపెట్టబడిరి వైస్రాయిగారి ప్రైవేటు సెక్రటరీ వారినందరిని పిలిపించుచు యు, వైస్రాయిగారు వారికార్యములను శ్లాఘించుచు, లేడీ విల్లింగ్టను గారు బహుమతుల నందించుట యు జరిగెను వైస్రాయి గారి గౌరవపురస్సరముగ నియమింపబడిన సిపాయిలు కూడా యీ బహుమానములను పొందిన యధికారులందరును ప్రకంశాపాత్రులు

కుక్క నాగుపామును చంపబోయి చచ్చుట

మారేడ్పల్లి తోటలో టి కె ఆర్ అయ్యంగారు బి ఏ, యల్ యల్ బి గారికి నాగుపాములను చంపు కుక్కయొకటి గలదు అది పట్టబడి తేకినారు వల్లగానుండి ౨౪ అడుగు పొడవుకొని ౫ అడుగులలో నాగుపామును చంపబోయి తుదకు దాని వలననే కరవబడి చనిపోయెను

అది అ తేదివాడు రెండు పెద్ద నాగుపాములను చంపినది ఆ సమయమున అది తెలుసుకొనుటలో రెండవ నాగుపామును చంపుచుండగా మరియొక నాగుపాము (పైజెప్పినట్టి) ఎదురుపడెను దానితో నది సుమారు ౧౫ నిమిషములు పోరాడెను కొని తుదకు పాము కుక్కను కరిచినందున కుక్క కొన్ని నిముషముల తర్వాత చనిపోయెను

ఈకుక్క రెండేండ్లలో ౨౫ నెలలుకొని ౩౦ వరకు పాములను చంపెను అంతేగాక తనకు పుట్టినవాటికి గూడ ఈకుక్క పాములను చంపు విధమును నేర్పించుట వింతగానుండెను"

ఈ పై విషయములను ఒక విలేఖరి హైదరాబాదు బులెటిను పత్రికకు చెప్పుచున్నారు

ఉద్యోగ విషయములు

సిగరు తహశ్శీలుదారుల స్థానములను మరియు యితరములు ౧౨ నర్లు మొత్తము ౧౭ ఖాళీ అయినందున ముస్తరముగా క్రిందివారల నియమించుటకు మంజూరి అయినది

౧ మౌల్వీ సయ్యదు అక్బరుహుసేన్ సా॥ తహశ్శీలుదారు తా॥ తుల్జాపూరు ౨ మౌల్వీ మహమ్మదు నిజాముద్దీన్ సా॥ తహశ్శీలుదారు తా॥ ముథోలు ౩ మౌల్వీ బషీరుద్దీన్ అహమదుసా॥ తహశ్శీలుదారు తా॥ పోర్సాపూరు ౪ మౌల్వీ అహమదుల్లాఖాన్ సా॥ మన్సూరు తహశ్శీలుదారు తా॥ మనగోళ్ళ ౫ మౌల్వీ మహమ్మదు మజీదుహుసేన్ సా॥ తహశ్శీలుదారు సరిహద్దు బందోబస్తులో ముంతఖబు ౬ మౌల్వీ బషీరుహుసేన్ సా॥ తహశ్శీలు తా॥ భువనగిరి ౭ శ్రీయుత యస్ పి వెంకటరామయ్య తహశ్శీలుదారు తా॥ రాజూరు ౮ మౌల్వీ బషీరు అహమదుసా॥ [తాహసు] తహశ్శీలుదారు తా॥ లింగసుగూరు ౯ మౌల్వీ మహమ్మదు సమీఉల్లాసా॥ తహశ్శీలుదారు తా॥ కాంపల్లి ౧౦ మౌల్వీ మహమ్మదు గౌసొద్దీన్ సా॥ తహశ్శీలుదారు తా॥ యెల్లందు ౧౧ శ్రీయుత వాసుదేవరావుగారు తహశ్శీలుదారు తా॥ బోధన ౧౨ మౌల్వీ మిర్జా మొయినుద్దీన్ బేగు సా॥ తహశ్శీలుదారు తా॥ గంగావతి ౧౩ మౌల్వీ సయ్యదు సజ్జాదుహుసేన్ సా॥ తహశ్శీలుదారు తా॥ పాల్వంచ ౧౪ శ్రీయుత ఫిరోజాషా [పర్షన్లె] తహశ్శీలుదారు తా॥ అందోలు ౧౫ శ్రీయుత కిషన్ రావు [మాధవరావు] మదదుగారి మాలుజీల్లా ఉన్మానాబాదు ౧౬ మౌల్వీ సయ్యదు అబ్దుల్ ఖాదరు సా॥ తహశ్శీలుదారు తా॥ సింధనూరు ౧౭ మౌల్వీ మహబూబు అలీఖాన్ సా॥ తహశ్శీలుదారు తా॥ హుస్నాబాదు,

నిజాం ప్రభువుగారి ఫర్మానుప్రకారం జనాబ్ హసన్ హిమాయత్ యారుజంగుద్దీన్ సా॥ బీదరు గారికి వెబ్లబు ప్రారంభం సన్ ౧౩౪౨ హి లోపు వీరి జన్మాంతరం వరకు ప్రతినెలకు ౩౦౦ రూపాయీలు యిచ్చుటకు మంజూరి అయినది

మౌల్వీ జమాల్ అహమదు సా॥ మున్సిఫ్ తా॥ ప్రేంటుగారు ౨౫ఆబాదు మొదలు ౨౪ బహమన్ సన్ ౧౩౪౩ం ఫసలీవరకు రెండుమాసముల సెలవు తీసికొనినందున వీరికి బదులు మౌల్వీ మీర్ జఫరు సా॥ బి యె ఎల్ ఎల్ బి గారిని ఏర్పరచినారు

మౌల్వీ గులాంముస్తఫ సా॥ (వాజం బందోబస్తు) గారు ఒకనెల సెలవు తీసుకొనినందున వీరికి బదులు యిదివరకు మున్సరముగా ఉండినవారినే యేర్పాటు చేయనయినది

యిష్తెహారు

మింజానిబునాయబు నాజం సాహెబు జరాయత్

బహిమన్ నెల ౯ వ తేది ౧౩౪౩ ఫసలీ నాడు నల్గొండజిల్లాలో భువనగిరు తాలూకా ఆలేరులో నండుకొనువంటి వ్యవసాయశాఖవారి భూములను మూడవసారి వేలము (హర్రాజు) వేయుచున్నారు ఈ భూములలో యు ౩౭-౬ యకరముల తరియు యు ౦-౩౦ బాగాయితియు యు ౨౫-౨౩ కుంటల ఖుష్కి భూమియు కలదు ఆలేరు రైలుస్టేషనుకు చాలాసమీపమున సిద్దిపేటకుపోవు రోడ్డు ప్రక్కన ఈ భూములున్నవి వీటివసతి చాలాయెక్కువ బావులు (౬) కలవు (౨) కవెలు యిండ్లు కలవు గత ౧౭ సంవత్సరములనుండి యీభూములయందు సర్కారువారు సలిపిన కృషిచేత యిప్పుడు ఈ భూములయందు వచ్చు ఫలితము యింతింతయని చెప్పనలవికాదు వ్యవసాయదారులకు యింతకు మించిన తరుణము లభింపదు కావలసినవారు ఆలేరుగ్రామమునకు వచ్చి హర్రాజులో సవాలు చేయవచ్చును

అబ్దుల్ రహీమాన్ సిద్దిఖిముంతజం

ముతాలుకా సర్వేనంబరు సర్కారిముకరా ఆలేరు

సర్వే నంబరు	డివిజను నంబర్లు	విస్తీర్ణం యకర్	విస్తీర్ణం గుంటా	జమాను కిసం
౧	౨	౩	౪	
౯	౧౧౩	౧౨	౧౦	ఖుష్కి
౧౦	౧౦౮	౧	౧౭	తరి
౧౧	౧౧౨	౧	౩	,,
౧౨	౧౦౯	౧	౧౫	,,
౧౩	౧౧౦		౨౫	ఖుష్కి
౧౪	౧౧౧	౧	౧౫	తరి
౧౬	౧౦౫	౨	౨	ఖుష్కి
౧౭	౧౦౪	౨	౩౯	,,
౧౮	౧౦౩		౮	బాగాయతి
౧౯	౮౪	౧	౩౫	తరి
౨౦	౧౦౬	౩	౨౯	ఖుష్కి
౨౧	౮౩	౧	౭	తరి
౨౨	౮౨	౧	౨౫	,,
౨౩	౮౧	౧	౧౬	,,
౨౪	౮౬	౧	౧౪	,,
౨౫	౮౭	౧	౨౫	,,
౨౬	౮౦		౨౪	,,
౨౯	౬౫	౨	౨	,,
50	౬౬	౧	౩౯	,,
జుంలా		౪౦	౨౮	

సర్వే నంబరు	డివిజను నంబర్లు	విస్తీర్ణం యకర్	విస్తీర్ణం గుంటా	జమాను కిసం
౧	౨	౩	౪	
		౪౦	౨౮	
53	౬౭	౧	౧౬	తరి
౩౪	౭౧ ౭౫	౨	౧౮	,,
౬౨	౪౬		౩౫	ఖుష్కి
౬౩	౬౪	౧	౫౬	తరి
౬౪	౬౨	౧	౧౦	ఖుష్కి
౭౯	౫౮	౧	౧౩	తరి
౮౦	౮౯	౧	౧౦	,,
౮౧	౬౦		౨౯	,,
౮౨	౬౧	౧	౧౩	,,
౮౩	౮౮		౩౮	,,
౮౪	౮౫	౧	౨౯	,,
౮౫	౯౦	౧	౧౫	,,
౮౬	౯౧	౨	౧౧	,,
౮౭	౧౦౨		౨౫	,,
౮౮	౧౦౧	౧	౩౩	ఖుష్కి
౮౯	౧౦౦		౭	బాగాయతి
౬౫	౬౩		౧౫	,,
౩౭	౭౨ ౧౩		౩౮	తరి
కుల్లు జుంలా		౬౩	౧౯	

యాదగిరిన సుంకకుప్రశాఖ మొహతమిమాంగారు మూడు మాసములు సెలవులు తీసుకొనుచున్నందున దినవల్ ప్రకారము నియమింపబడినది

[గ] పాల్వె గులాంమస్తఫా [రసా] మొహతమిమాం బల్దాగారికి బదులు. పోల్వెబహోద్దినేఖాజా సాహెబ్ పారపతగారు మొహతమిమాంగ మహమూలుఖాన లింగసుగూరు

[౩] పాల్వెలహోద్దినేఖాజాసాహెబ్ సురసనగారు మొహతమిమాంగారికి బదులు పాల్వె సయ్యదుసాహెబ్ అవాముమొయిన్ద్దీన్ సాహెబ్ ఉమామనవారు గారు నియమింపబడినారు.

జి. జగన్నాథం యింటి సోడా

హైదరాబాదు ౨౭ తేదీ —

సి ఐ డీ వారు కాచిగూడలోవున్న జీ జగన్నాథం యింటిలో సోడాబడి యిల్లు మొత్తమును సోదాచేసినారు కాని యాము వివిధములుగ తెలిసినవి నిజము యొవరివలన కూడా తెలుపబడుటలేదు

ఆంధ్ర గ్రంథమండలి

మారీసపేట, తెనాలి.

స్థాపితము 1928

ప్రచురించుచున్నది. వీరికాలఘువివరణసహిత శ్రీమదాంధ్ర మహాభారతము శాంతిపర్వము క్రౌనుసైజు పూర్తి క్యాలికోలో మూడుభాగములు

	భాగ॥ 1 2		3 ఒకేసాల్యూము
చందాదారులకు	0-11-0	...	2-0-0
యితరులకు	1-0-0	...	2-8-0
లైబ్రరీలకు	2-4-0	...	2-4-0

పోష్టుఖర్చులు ప్రత్యేకము.

వివరములకు —

కె. ఎ. వి. ప్రసాదరావు. బి. ఎ.

ప్రొప్రయిటరు

సైకిలు యాత్రికులు

హైదరాబాదు ౨౭ తేదీ —

ఖాదరు ఖుమదహోల్విక్ సైకిలుయాత్రికులు యిదివరకు సైకిలు ప్రయాణముచే జాహీరాబాదు పట్టణము చేరియుండిరి. వీరు తిర్గి యూరోపు సైకిలుద్వారా మహమ్మదు నగరు, హైదరాబాదు, ..., మదరాసు మొదలగు ప్రదేశములనుండి కలకత్తా వెళ్లగలరు. ఫిబ్రవరివరకు జాహీరా చేరగలరు

బరారు విషయమై ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నలు

కావలసిన విషయము తెలుపబడకుండుట

ఢిల్లీలోని భారత శాసనసభ (అసెంబ్లీ)లో యం. ఎస్. జోస్ బరారు తరఫున ప్రతినిధి నవంబరు ౨౨ వ తేదీనాడు హైదరాబాదులో హైనెసు నైజాంగారు బరారు విషయమై యొక ప్రకటన చేసియుండిరికదా దానికి సంబంధించిన వివరములను తెలిసికొనుటకై జోసగారు అసెంబ్లీలో ప్రభుత్వ సభ్యునికి కొన్ని ప్రశ్నలడిగి జవాబు చెప్పవలెనని కోరిరి వారి ప్రశ్నలు ఇట్లుండెను: నైజాంగారు బరారును స్వదేశములో చేర్చుటకును దానిని మధ్య రాష్ట్రములతో నుండుటకును అంగీకరించినారా? నైజాంగారు తమ ఉపన్యాసములో అది కొత్త ఏర్పాటు లేక పూర్వముగా తెలుపబడినది ... ఆ విషయమున వారు చేయదలచిన ఏర్పాటు వివరములను ప్రభుత్వము వారు ప్రకటించెదరా?"

అందుకు సర్ బి యల్ మిత్రగారు ప్రభుత్వము యిప్పుడు పీఠిక ఎక్కువ చెప్పి ప్రస్తావించుటకు ప్రకటనకంటె అధికమేమియును తెలుపజాలరని జవాబిచ్చిరి

చిక్కునకొకటి సంబంధించిన ఇతర సభ్యులుకూడ ప్రశ్నింపసాగిరి అందులో సర్ కాస్జిజహంగీరుగారు ఇట్లడిగిరి "వార్తాపత్రికలు ఒక్కొక్కటి ఒక్కొక్క విధమున చెప్పుచుండునుగదా అటువంటి సందర్భములో సభ్యులు వార్తాపత్రికలను చదివి తెలిసికొనవలెను ... ఆ విషయమున ఒక ప్రకటన చేయుట న్యాయము కాదా? ఈ మధ్య నైజాంగారును, ఇండియా ప్రభుత్వమువారును, ఇండియా ప్రజయును — ఈ మూడు పక్షములకును ... ప్రకటనను చేయవలసిన మాట"

సర్ బి యల్. మిత్రగారు మూడుపక్షములు లేవని రెండే పక్షములనియు, ఒకటి నైజాం ప్రభుత్వము మరియొకటి బ్రిటిషు ప్రభుత్వమనియు చెప్పిరి ఆసలు అసెంబ్లీకి సంబంధించని విషయమున ప్రభుత్వ సభ్యుడెవడుగాని ప్రకటన గావించుట చాలా పెద్దతప్పు అనిరి

బరారు తరఫున ప్రతినిధి అసెంబ్లీలో సభ్యుడుగా నున్నప్పుడు ఆ సంబ్లీకి ఆవిషయము తెలిసికొనుటకు హక్కు కలదని నియోగిగారు అనిరి

సర్ బి యల్ మిత్రగారు బ్రిటిషు యిండియాకు ఆ విషయము తెలిసికొనవలసిన అవసరము లేదని ... ఆరిభొక్క పార్టీగారు అనిరి

బరారు ప్రజలకు ఆవిషయమున చాలా ఆందోళనము కలదని బరారు ప్రజలయొక్క అభిప్రాయము తెలియజేయుటకు అవకాశము కలుగజేయవలదా యని జోసుగారును, నియోగిగారును ప్రశ్నించిరి

జరిగిన చాల్ల సంవత్సరములలో బహిరంగ సభలద్వారాను ఇతరవిధములను బరారుప్రజల అభిప్రాయము తెలుపబడియేయున్నది గనుక ప్రభుత్వమువారికది బాగుగా తెలిసియున్నదనియు, నైజాంగారు రాయబారములలో బరారు ప్రజల అభిప్రాయములనుకూడ మనసులో నుంచుకొనియే పని చేసిరనియు సర్ బి. యల్ మిత్రగారు జవాబిచ్చిరి

తర్వాత దాసుగారు ఆను మరియొక్క సభ్యుడేదో అడుగగా మిత్రగారు "నైజాంగారును నిజాంగారును జరుగుచున్న రాయబారములను గూర్చి తాకీదుయు తెలియును" అని చెప్పిరి

భారత సంస్థానములు

[illegible] వ్యవసాయసంస్థ

[illegible]

[illegible]

[illegible]

ఫెడరల్ సంస్థానములు

[illegible]లో వాటిస్థానములు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] సంస్థానములకు [illegible] సంస్థానములకు [illegible] దక్కను సంస్థానములకు [illegible] ఆధిక స్థానములు [illegible].

ఇంక ఫెడరల్ [illegible] సంస్థానములకు [illegible] హైదరాబాదు [illegible] మైసూరు [illegible] గ్వాలియరు [illegible] సంస్థానములకు [illegible] భోపాలు [illegible] స్థానము లీయ బడునట.

[illegible] సంస్థానములకు [illegible] దక్కను సంస్థానములకు [illegible] బెంగాలు [illegible] సంస్థానములకు [illegible] ప్రత్యేకముగా [illegible] ప్రత్యేకస్థానము.

[illegible]

[illegible]

[illegible] ప్రస్తుతము [illegible] సంస్థానాధిపతులు [illegible] ప్రస్తుతము [illegible] సంస్థానాధిపతులలో [illegible] హైదరాబాదు [illegible].

రాజసోదరుని ఖైదువిడుదల

సొహాగపూరు సంస్థానము రాజుయొక్క సోదరుడగు కుమార పీరేంద్రబహదురు రేవాసంస్థానములో రాజద్రోహ దీగనుండెను. పిరోలుకాలము లో రేవాసంస్థానమునకు విరుద్ధములైన పనులను చేయుటగాని లేక పెరోలుకాలము కాగానే తిరిగి రేవాసంస్థానమునకు స్వయముగా వశముకావలె నను షరతుపై పీరేంద్రబహదరు ఇప్పుడు విడుదల చేయబడినాడు. ఆయనతల్లి చాలాజబ్బుగానుం డుటచే విడుదల జరిగినది. పెరోలు (షరతుపైవి డుదల) నెలకాలము గడువు పెట్టబడినది.

భోపాలునవాబుకు గొప్పదెబ్బ

గతసప్తాహములో భోపాలు నవాబుగారు పోలో [illegible] దెబ్బతగిలియుండె [illegible] గొప్పదెబ్బ తగిలి [illegible] చికిత్సలో [illegible] కర్నల్ [illegible] ఖాన్ బహదర్ డాక్టర్ అహమద్ [illegible] చికిత్సచేయు చున్నట్లును తెలియుచున్నది.

మైసూరుకు శాసన నిర్మాణమున నిర్బంధము తొలగుట

మైసూరులో వైస్రాయిగారికి స్వాగతము

[illegible]

సంస్థానపువిందులో వైస్రాయిగారి ఉపన్యాసము

[illegible]

[illegible]

పీనిని గుఱించి ఘనతవహించిన మహారాజాగారి ప్రభుత్వము శాసనములను చేయు విషయమున [illegible]

[illegible]

వ్యర్థవ్యయము

ఇంగ్లండులోని పార్లమెంటులో (శాసనసభలో) ప్రజలచే నెన్నుకొనబడినవారే సభ్యులయి యుందురు. మన భారతీ శాసనసభ (ఢిల్లీ)లో ను న్నూ ప్రజాప్రతినిధులున్నారు. కాని ఇండియా గవర్నమెంటువారు వీరిని నమ్మరు. కాబట్టి గవర్నమెంటు పక్షమునకు బలము చేకూర్చుటకై కొంతమంది "నామినేటెడ్ వాలాల"ను సభ్యులుగా గవర్నమెంటువారు నియమించెదరు. [illegible]

[illegible] ప్రకారము ద్రవ్యము వ్యయమైనది:—

1921 సంవత్సరములో		రు 62,221-16-0
1922	,,	72,886-10-0
1923	,,	72,969- 3-0
1924	,,	85,977- 9-0
1925	,,	73,560- 3-0
1926	,,	.0,044- 8-0
1927	,,	74,186- 7-0
1928	,,	61,246- 9-0
1929	,,	67,548-13-0
1930	,,	61,440-10-0
1931	,,	93,679- 1-0
1932	,,	1,00,187-15-0
	మొత్తము—	9,16,456-11-0

[illegible]

అన్యాయము!



REG. No. N. 45

Reg. No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.